AUM SRI SAI RAM

SRI SATHYA SAI SEVA ORGANISATIONS
TELANGANA

P Venkat Rao
State President

: 9000 511 567
: saipvrao246@gmail.com

**Cir.No.06/2024/SP/TS** **Date: 08-05-2024**

# భగవానుని శతజయంతి ఉత్సవాల సందర్భంగా ప్రశాంతి నిలయంలో 2024 ఏప్రిల్ 22, 23 తేదీలలో నిర్వహించిన అఖిల భారత సమావేశంలో తీసుకున్న నిర్ణయములు

జిల్లా అధ్యక్షులకు మరియు కార్యనిర్వాహక అధ్యక్షులకు,
ఆత్మీయ సాయిరాం!

ప్రశాంతినిలయంలో 2024 ఏప్రిల్ 22, 23 తేదీలలో నిర్వహించిన అఖిలభారత సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు పొందుపరుస్తున్నాం. అందరూ క్షుణ్ణంగా అధ్యయనం చేసి, ఇవ్వబడిన సూచనలు/ఆదేశాలమేరకు స్వామివారి శతజయంతి ఉత్సవాల సందర్భంగా చేపట్టే కార్యక్రమాలను ప్రణాళికను ఇప్పటినుండే రూపొందించుకొని భక్తి శ్రద్ధలతో, ఉత్సాహంగా భజన మండలి, సమితి, జిల్లా మరియు రాష్ట్ర స్థాయిలలో సమర్థవంతముగా, ఐకమత్యంగా నిర్వహించాలని కోరడమైనది.

## 22 ఏప్రిల్, 2024 ఉదయం 10-30: అఖిలభారత అధ్యక్షులు శ్రీ నిమీశ్ పాండ్య గారి స్వాగతోపన్యాసం:

1) భగవాన్ శ్రీ సత్యసాయిబాబా శతజయంతి ఉత్సవాల సందర్భంగా సమకాలీనులుగా ఉండటం యొక్క ప్రాముఖ్యతను శ్రీ నిమీశ్ పాండ్య గారు తమ స్వాగతోపన్యాసంలో నొక్కి చెప్పారు.
2) శ్రీ సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్, శ్రీ సత్యసాయి గ్లోబల్ కౌన్సిల్, శ్రీ సత్యసాయి సేవాసంస్థలు, భారతదేశం సంయుక్తంగా ఈ శతజయంతి ఉత్సవాలను నిర్వహించి, భగవాన్ బాబా దివ్య చరణముల చెంత సమర్పిస్తాయి.
3) సాయి అవతార ఉద్యమం పట్ల మన నిబద్ధత చాలా ముఖ్యమని, భగవాన్ బాబావారి 100వ జన్మదిన వేడుకలకంటే ఏదీ ముఖ్యంకాదని అఖిలభారత అధ్యక్షులు సూచించారు.
4) భగవానుని జన్మదిన వేడుకలకు ఏ విధమైన ఆహ్వానాలు ఉండబోవని, శతజయంతి ఉత్సవాలను మనమందరం కలిసి నిర్వహించాలని సూచించారు.
5) సేవలు చేస్తున్న సమయంలో "నేను చేశాను లేదా నేను నిర్వహించాను" అనే కర్తృత్వ భావన, అహంకారము ఉండకూడదు. భగవంతుని ఆనందింపజేయడమే మన ఏకైక లక్ష్యం.

6) శతజయంతి వేడుకలలో కేవలం కార్యక్రమాలను నిర్వహించడంపై మాత్రమే దృష్టి పెట్టకుండా, భగవాన్ బాబావారి యొక్క ప్రేమ మరియు సేవ అను సందేశాన్ని యావత్ మానవాళికి వ్యాప్తి చేయడం ప్రధానమని గుర్తించాలి.

7) ప్రతి ఇంటిలో మరియు కుటుంబ స్థాయిలో బాబా జన్మదిన వేడుకలు ప్రేమతో నిర్వహించాలి. భారతదేశం అంతటా ఉన్న ప్రతి భక్తుడు, తమ ఇంట్లో జరిగే బాబా జన్మదిన కార్యక్రమానికి కనీసం 10 మందిని ఆహ్వానించాలి. ఫ్యామిలీ సెలబ్రేషన్ అనేది చాలా ముఖ్యమైనది. చక్కగా ప్రణాళికా బద్ధంగా నిర్వహించాలి.

8) రాబోయే రెండేళ్లలో స్వామివారి ఫోటో, విభూతి ప్రసాదం దేశంలోని ప్రతి ఇంటికీ చేరేలా ప్రణాళికలు రూపొందించాలి.

9) జాతీయ స్థాయిలో చేసిన ప్రణాళికకు సమాంతరంగా, రాష్ట్ర అధ్యక్షులందరూ వీలైనంత త్వరగా రాష్ట్రంలోని తమ జిల్లా అధ్యక్షులు మరియు సమన్వయ కర్తలతో సమావేశాలు నిర్వహించి, సంస్థ కార్యకలాపాలకు సంబంధించి రాష్ట్రస్థాయి ప్రణాళికలను రూపొందించాలి.

10) వచ్చే రెండేళ్లలో ప్రశాంతినిలయంలో నిర్వహించు కార్యక్రమముల కొరకు ప్రతి ఒక్కరు పూర్తి నిబద్ధతతో తమ సమయమును కేటాయిస్తూ సంస్థకు అందుబాటులో ఉంటూ భగవంతుడు ప్రసాదించిన శక్తి, భక్తి, సంపత్తిని భగవంతుడికి సమర్పించుటయే ఒక యజ్ఞముగా భావించాలి.

11) శ్రీ సత్యసాయి సంస్థలలోని శాశ్వత నిర్మాణములు అనగా ప్రార్థన మందిరములు, సేవా కేంద్రములు మొ.. వాటిని తగురీతిగా సుందరీకరణ చేసుకొని రంగులు, అలంకారములతో కొత్త రూపు ఇచ్చేలా తగు చర్యలు తీసుకొని నూతన ఉత్సాహాన్ని, పండగ వాతావరణాన్ని కల్పించాలి.

**ఉదయం 10-45 నుంచి 11-45 వరకు: ఆధ్యాత్మిక కార్యకలాపాలు**

- అన్ని రకాల కార్యకలాపాలను అత్యంత ఉత్సాహంతో నిర్వహించడం :
  a) సాధారణ భజనలతో పాటు అఖండ భజనలు, బహిరంగ ప్రదేశాల్లో భజనలు, గృహ భజనలు నిర్వహించవలెను.
  b) నగరసంకీర్తనలు: సమితి, భజనమండలి స్థాయిలో నగరసంకీర్తనల సంఖ్య పెంచడమే కాకుండా, సంస్థ సభ్యులను, ఇతర భక్త బృందాలను పెద్ద ఎత్తున భాగస్వామ్యం చేయవలెను.
  c) ప్రతి జోన్ లో శ్రీ సత్యసాయి రథం, జోన్ అంతటా పర్యటించి, చివరగా ఏకరీతిగా అలంకరించిన ఆరు జోన్ ల రథాలు ఉరవకొండ వద్ద కలిసి, ప్రశాంతినిలయానికి చేరుతాయి.
  d) ప్రతి జోన్ వారు 2026లో ఆరాధన మహోత్సవం రోజున రథయాత్రను ప్రారంభించి, 2026 అవతార ప్రకటన దినోత్సవం వరకు కొనసాగిస్తారు.

e) అన్ని జోన్ లతో తగిన చర్చల తరువాత తుది తేదీల నిర్ణయం జరుగుతుంది.

f) రథాల యొక్క నమూనా ఫోటోలు అన్ని జోన్ ల నుండి అందిన తర్వాత, ఒక నిర్ణయం తీసుకోబడుతుంది. కొత్త రథం నమూనాలో ఏకాభిప్రాయం లేదా ఒడిశా, చండీగఢ్, ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్ వంటి వివిధ రాష్ట్రాలలో ప్రస్తుతం ఉన్న రథాలను ఉపయోగించే అవకాశాన్ని పరిశీలించడం జరుగుతుంది.

## అతి రుద్ర మహా యజ్ఞం – ఫిబ్రవరి 2025

2025 ఫిబ్రవరిలో ప్రశాంతినిలయంలో శ్రీవారి దివ్య సన్నిధిలో జరిగే అతి రుద్ర మహా యజ్ఞం గురించి విస్తృతంగా చర్చించినారు. శతజయంతి ఉత్సవాలకు, ఈ యజ్ఞం ప్రారంభకార్యక్రమం.

తమిళనాడు (నార్త్) రాష్ట్ర అధ్యక్షులు శ్రీ చంద్రశేఖరన్ యాగం ఏర్పాట్లను పర్యవేక్షించనున్నారు.

- ఋత్విక్కుల కోసం ఇప్పటికే రిజిస్ట్రేషన్లు ప్రారంభమయ్యాయి. నమోదు చేసుకున్న భక్తుల్లో సుమారు 170 మందిని గుర్తించడం/ఎంపిక చేయడం జరుగుతుంది.
- ఈశ్వరమ్మ దినోత్సవం – మే 6, 2024 నుంచి ఋత్విక్కుల ఆన్లైన్ శిక్షణ.
- ఎంపిక చేసిన ఋత్విక్కులు యజ్ఞం సందర్భంగా 15 రోజుల పాటు ప్రశాంతినిలయంలో అందుబాటులో ఉండవలెను.
- మిగిలిన వారంతా (మహిళలతో సహా) 11 రోజుల పాటు chanters గా వేడుకల్లో పాల్గొనవచ్చు.

ఈ సందర్భంగా శ్రీ వేద నారాయణ (ప్రశాంతినిలయం) గారు మాట్లాడుతూ..

- అతిరుద్ర మహాయజ్ఞం చాలా ముఖ్యమైన యజ్ఞం. ఈ యజ్ఞంలో అనుసరించాల్సిన సుదీర్ఘమైన మరియు వివరణాత్మక ఆచారాలు మరియు కార్యక్రమాలను పరిగణనలోకి తీసుకొని, కొన్ని చోట్ల మాత్రమే నిర్వహింపబడుతుంది.
- ఈ యజ్ఞంలో భాగస్వామ్యం కావడం నిజంగా మనందరికీ ఒక వరం.
- 'ఆగమ' సంప్రదాయం ప్రకారం ప్రశాంతినిలయంలో గతంలో నిర్వహించబడిన అతిరుద్రమహాయజ్ఞంలా కాకుండా, ఈసారి 'ఆపస్తంబ' సంప్రదాయం ప్రకారం యాగం జరుగుతుంది.
- జపం చేయడానికి ఎక్కువ ప్రాముఖ్యత ఇస్తారు.
- ఈ అతిరుద్ర మహాయజ్ఞం విశ్వశాంతి కోసం, మానవాళి సంక్షేమం కోసం నిర్వహింపబడుతుంది.
- ప్రతిరోజూ ఉదయం 6 గంటలకు ప్రారంభమయ్యే యాగం కార్యకలాపాలు మధ్యాహ్నం 12 గంటల వరకు కొనసాగుతాయి. సాయంత్రం అరగంట పాటు సంక్షిప్త పూజ ఉంటుంది.
- యజ్ఞకర్త, యజ్ఞపురుషుడు భగవాన్ శ్రీ సత్యసాయిబాబా వారే అయి ఉన్న విశిష్ట యజ్ఞం ఇది.

## ప్రశాంతినిలయంలో "అంతర్జాతీయ వేదసదస్సు"

- అతిరుద్ర మహాయజ్ఞం చివరి 2 రోజుల సందర్భంగా "అంతర్జాతీయ వేదసదస్సు" నిర్వహింపబడుతుంది. ఈ సదస్సుకు దేశవిదేశాలకు చెందిన ప్రముఖ వేదపండితులను ఆహ్వానించనున్నారు. దీనికి సంబంధించి, అన్ని రాష్ట్రాల అధ్యక్షులు అటువంటి ప్రసిద్ధ వేద పండితులను అన్వేషించి జాబితాను తయారు చేసి గురుపౌర్ణమి – జూలై'2024 లోగా అఖిలభారత అధ్యక్షులవారి కార్యాలయానికి సమర్పించాలని కోరుతున్నాము.
- వేద అధ్యయన రంగంలో గొప్ప కృషి చేస్తున్న విశ్వవిద్యాలయాలు మరియు సంస్థలను (భారతదేశం మరియు విదేశాలలో) గుర్తించి, జాతీయ వేద విభాగం ద్వారా ఆహ్వానాలు పంపబడతాయి.
- శ్రీ నారాయణ్ ప్రసాద్ గారు, జోనల్ ప్రెసిడెంట్ (తూర్పు), శ్రీ వేద నారాయణ గారు మరియు శ్రీ చంద్రశేఖరన్ రాష్ట్ర అధ్యక్షులు కలిసి పనిచేస్తారు. వీరు ముగ్గురు సదస్సు థీమ్ మరియు ఎజెండా తో కూడిన ఒక బ్లూప్రింట్ ను రూపొందిస్తారు.
- ఈ ప్రపంచ వేద మహాసభలు మరియు అతిరుద్ర మహాయజ్ఞం కోసం సన్నద్ధమవుతూ, ప్రతి సమితిలో రుద్రమయం కార్యక్రమం మరియు శిక్షణ పొందిన వేద బోధకుడు ఉండేలా సమితులను మనం బలోపేతం చేయవలెను
- 12 జ్యోతిర్లింగ క్షేత్రాలు మరియు ఇతర ముఖ్య ప్రదేశాలలో రుద్రం జపించడానికి వీలైనంత ఎక్కువ మంది భక్తులు శ్రీ రుద్ర నమక చమకములను శ్రద్ధాపూర్వకంగా నేర్చుకునేలా చేయాలి.
- రాష్ట్ర అధ్యక్షులు, తమ రాష్ట్రంలోని సంబంధిత జ్యోతిర్లింగ దేవాలయాల ట్రస్టులను సంప్రదించడం ప్రారంభించాలని కోరారు దేశంలోని అన్ని ప్రాంతాల నుంచి సుమారు ఒక లక్షమందితో న్యూఢిల్లీలోని కర్తవ్యమార్గ్ లో ఇదే విధమైన సామూహిక వేద పారాయణం నిర్వహించుటకు ప్రతిపాదించినారు.

## ఉదయం 11-45 నుంచి మధ్యాహ్నం 12-45 వరకు: శ్రీ సత్యసాయి బాలవికాస్ : విద్యా విభాగం – పార్ట్ ఎ ● శ్రీ సత్యసాయి ఫెస్టివల్ ఆఫ్ జాయ్ ( బాలవికాస్ పిల్లల ఆనందోత్సవం )

- శతాబ్ది ఉత్సవాల కొరకు ఒక కొత్త థీమ్ తో గతంలో చేసినట్లుగా ఫెస్టివల్ ఆఫ్ జాయ్ (ఆనందోత్సవం) కార్యక్రమ నిర్వహణకు ప్రణాళికలు సిద్ధం కావింపబడుతున్నాయి.
- ముగ్గురు జాతీయ మహిళా సమన్వయకర్తలు ఈ కార్యక్రమ విధివిధానాలను సమన్వయం చేస్తారు.

- ప్రతి రాష్ట్రంలోని పిల్లలకు వారి సాంప్రదాయ/జానపద నృత్య రూపాలను శ్రీవారి దివ్యసన్నిధిలో సమర్పించడానికి అవకాశం ఇవ్వాలని సూచించినారు.
- భారతదేశంలో ఉన్న శ్రీ సత్యసాయి బాలవికాస్ పూర్వవిద్యార్థులతో పాటు, విదేశాలలో ఉన్న పూర్వవిద్యార్థులను కూడా ఈ కార్యక్రమంలో భాగస్వాములను చేయనున్నారు. ప్రస్తుతం ప్రపంచంలోని వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన బాలవికాస్ పూర్వవిద్యార్థులను సమన్వయం చేయు బాధ్యత గ్లోబల్ కౌన్సిల్ కు చెందిన సోదరుడు శ్రీ శివేంద్రకు అప్పగించబడినది.
- **2025, 2026** సంవత్సరాల్లో రెండు వార్షిక బాలవికాస్ స్నాతకోత్సవాలను కూడా ఘనంగా నిర్వహించేందుకు ప్రణాళిక రూపొందించారు. భారతదేశమునకు, విదేశాలకు చెందిన పూర్వ విద్యార్థులను ఇందులో చేరేలా ప్రోత్సహించవలెను.

## నృత్యాంజలి – శ్రీ సత్యసాయి అవతార వైభవం.

- భగవాన్ బాబావారి అవతారాన్ని కీర్తించే పాటల కూర్పుకు **1000** మంది బాలురు కలిసి భారతదేశంలోని వివిధ సంప్రదాయ నృత్య రూపాలలో నృత్యం చేయడానికి శిక్షణ అందిస్తారు.
- శ్రీ కోటేశ్వరరావు గారు, జాతీయ సేవా సమన్వయ కర్త ఈ అంశంపై మాట్లాడుతూ, ఆంధ్రనాట్యం పేరిణి శివతాండవం శైలిలో పిల్లలతో నృత్య ప్రణాళిక గురించి సూచించినారు.
- సోదరులు శ్రవణం (చెన్నై) మరియు కౌశిక్ దత్త (కలకత్తా) గార్లు సంగీతనృత్యానికి సంబంధించి థీమ్, మ్యూజిక్, ఆలోచనలను ఏకీకృతం చేయడానికి సూచనలు అందించినారు.
- ఈ కార్యక్రమానికి ఆయా రాష్ట్రాలకు చెందిన కొరియోగ్రాఫర్లు, స్క్రిప్ట్ రైటర్ల జాబితాను తయారు చేయాలని రాష్ట్ర అధ్యక్షులను కోరడమైనది.

## 2025 ప్రథమార్థంలో గౌరవ భారత రాష్ట్రపతి సమక్షములో శ్రీ సత్యసాయి బాలవికాస్ వేడుకలు

- శ్రీ సత్యసాయి బాలవికాస్ పిల్లలు తమ బాలవికాస్ కార్యకలాపాలను రాష్ట్రపతి భవనంలో ప్రదర్శించడం మరొక పెద్ద కల.
- ఈ అంశంపై తయారు చేయబడ్డ ఒక బ్రోచర్ త్వరలోనే అన్ని రాష్ట్రాల అధ్యక్షులకు పంపబడుతుంది.
- గౌరవనీయ భారత రాష్ట్రపతితో అపాయింటుమెంట్ ఫిక్స్ చేయు బాధ్యతను నారాయణ్ సార్, జోనల్ ప్రెసిడెంట్ (ఈస్ట్) గారికి అప్పగించబడినది.

## బాల వికాస్ సాహిత్య పునరుద్ధరణ:

బాలవికాస్ పుస్తకాలు సమకాలీన శైలిలో కొత్త రూపురేఖలతో పునరుద్ధరించబడతాయి. నేడు బాలవికాస్ కొరకు వాడుకలో ఉన్న అనేక పుస్తకాలకు బదులుగా, కేవలం 3 పుస్తకాలు మాత్రమే (ఒక్కొక్క గ్రూప్ కు ఒకటి) సమగ్రమైన కంటెంట్, సిలబస్ తో అందుబాటులోకి రానున్నది.

- బాలవికాస్ గురువుల కొరకు హ్యాండ్ బుక్ (ఒక కొత్త గైడ్) కూడా లభ్యం చేయబడుతుంది.
- ఈ హ్యాండ్ బుక్ ను అన్నిరాష్ట్రాలు ప్రాంతీయభాషలలో అనువదిస్తారు.
- బాలవికాస్ పూర్వ విద్యార్థుల డేటాబేస్.
- మన సంస్థ యొక్క పరిధిని దాటి ఎక్కడో దూర ప్రాంతాలలో ఉన్న పూర్వవిద్యార్థుల పేర్లను నమోదు చేయుటకు సోషల్ మీడియాల ద్వారా గ్లోబల్ క్యాంపెయిన్.
- బాలవికాస్ పూర్వవిద్యార్థులందరినీ నమోదు చేయడానికి ఒక పోర్టల్ సృష్టించబడుతుంది.

## మధ్యాహ్నం 2-15 నుంచి 3-15 వరకు: సేవా కార్యక్రమాలు:

### శ్రీ సత్యసాయి దివ్యాంగ జన సేవ

ఈ కార్యక్రమం కింద దేశంలోని లక్ష మంది దివ్యాంగులకు కృత్రిమ అవయవాలు, (**artificial limbs and arms**) అందించనున్నారు. ఆంధ్రప్రదేశ్ మెడ్ టెక్ జోన్ (**AMTZ**) సంస్థ సాంకేతిక సహకారంతో ఇది జరుగుతుంది. వారు సమర్థవంతమైన మరియు తక్కువ ఖర్చుతో కృత్రిమ అవయవాలు (**prosthetics**) తయారు చేయడానికి వీలు కల్పించే ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు మరియు సాంకేతికతను కలిగి ఉన్నారు. శ్రీ సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మరియు శ్రీ సత్యాయి సేవా సంస్థలు భారతదేశం ఉమ్మడి ప్రాజెక్ట్ గా ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. ఈ ప్రక్రియను సులభతరం చేయడానికి ఒక యాప్ ను ప్రారంభించనున్నారు. ప్రభుత్వం ఇచ్చే యూనిక్ ఐ.డీ. తో దివ్యాంగులు ఈ యాప్ లో రిజిస్టర్ చేసుకుంటారు. అలాంటి వారందరినీ పిన్ కోడ్ లొకేషన్ సాయంతో గుర్తిస్తారు.

- స్థానిక సేవాదళ్ సభ్యులు వారిని సందర్శించి ప్రామాణికతను ధృవీకరిస్తారు.
- తరువాత, ఎంపికచేసిన వైద్యుల బృందం ద్వారా స్క్రీనింగ్ చేయబడి, కృత్రిమ అవయవాలు (**prosthetics**) తయారు చేయడానికి కొలతలు తీసుకోబడతాయి మరియు అర్హులైన వారికి పంపిణీ చేయబడతాయి.
- ఈ ప్రయత్నంలో కొన్ని సంచార ఆసుపత్రుల (**mobile hospitals**) సేవలను ఉపయోగించుకోవాలని ప్రణాళిక రచిస్తున్నారు. మొత్తం సేవా ప్రక్రియను ఒకేసారి మరియు లబ్ధిదారులు ఉన్నచోటికి వెళ్ళి చేసేలా సులభతరం చేయుటకు సంచార ఆసుపత్రులు ఉపకరిస్తాయి.

- కృత్రిమ అవయవాలు (prosthetics) సపోర్ట్ అందించిన తరువాత, లబ్ధిదారులతో అందుబాటులో ఉండటానికి, అవసరమైతే వారికి ఏదైనా సహాయము చేయుటకు SSSIHMS లో అమలులో ఉన్న SRP మోడల్ ని అనుసరిస్తారు.

## లిక్విడ్ లవ్ :

- అత్యవసర రక్తదాన సేవలు నిర్వహించడానికి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మరియు ఒడిశా రాష్ట్రాల్లో "లిక్విడ్ లవ్" అనే వెబ్ యాప్ పరీక్షించబడింది.
- చెన్నై నగరంలో సుందరం క్షేత్రం నుండి నిర్వహింపబడుతూ, ఇప్పటికే అన్నిరకములుగా విజయవంతము కాబడిన నమూనా స్వీకరించబడింది.
- ఆరాధన దినోత్సవం రోజున ఒక వెబ్ యాప్ ప్రారంభించబడి, క్రమంగా భారతదేశం అంతటా అందుబాటులోకి రానుంది.
- తమ ప్రాంతాలలో రక్తదాతలను నమోదు చేయడానికి అన్ని రాష్ట్రాలు సన్నద్ధం కావాలని అభ్యర్థన.
- దీనికి సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలో సర్క్యులేట్ చేయబడతాయి.

## గ్రామసేవ గ్రామాల సమ్మేళనం :

- ప్రశాంతినిలయంలో 6000 గ్రామసేవ గ్రామాలు, విద్యాజ్యోతి పాఠశాల గ్రామాలు, గిరిజన గ్రామాలు, నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు తదితర ప్రాంతాలనుండి వచ్చినవారి జానపద కార్యక్రమాలతో గ్రామసేవా సమ్మేళనం నిర్వహించనున్నారు.
- హిల్ వ్యూ స్టేడియం/ఇండోర్ స్టేడియంలో మోడల్ విలేజ్ ఎగ్జిబిషన్ నిర్వహించబడుతుంది.

## జాతీయ కార్యక్రమాలు :

- కోరికలపై అదుపు అమలవుతున్న వివిధ పద్ధతుల గురించి అఖిలభారత అధ్యక్షులు వివరించారు. - తమిళనాడులోని ఒక సీనియర్ భక్తుడు "కోరికలపై అదుపు" ను కేవలం ఒక భావనగా కాకుండా, ఒక జీవన విధానంగా అమలుపరుస్తున్న సంఘటనను శ్రీ రమేశ్, తమిళనాడు ట్రస్ట్ మెంబర్ పంచుకున్నారు.
- నారాయణ సేవ పటిష్టముగా అమలుపరచుట.
- శ్రీ సత్యసాయి ప్రేమతరు యొక్క ఆవశ్యకత గుర్తించి అమలుపరచుట.

## స్కిల్ డెవలప్ మెంట్ (నైపుణ్య అభివృద్ధి సేవాకార్యక్రమాలు)

- భారతదేశం అంతటా 403 స్కిల్ డెవలప్ మెంట్ కేంద్రాలు ఉన్నాయి. వివిధ నైపుణ్యాలలో శిక్షణ ఇస్తున్న ఈ కేంద్రాలలో మహిళలు (90% కంటే ఎక్కువ) అత్యధిక లబ్ధిదారులుగా ఉన్నారు. 19-35 ఏళ్ల మధ్య వయస్కులకు, తక్కువలో తక్కువగ 120 గంటల సమయాన్ని కేటాయిస్తూ భారతదేశం

అంతటా నైపుణ్య అభివృద్ధి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జాతీయ ఆక్టివిటీ ఇంచార్జ్ డాక్టర్ కృష్ణకుమార్ వివరించారు.

- ఈ కార్యక్రమాల ద్వారా లబ్ధిపొందిన 28,000 కుటుంబాలను సంస్థ చేరుకోగలిగింది.
- స్కిల్ డెవలప్ మెంట్ లో శిక్షణ పొందిన వారు తయారుచేసిన వివిధ ఉత్పత్తులను మార్కెట్ చేయుటకు ఈ-కామర్స్ వేదికను ఉపయోగించుకోవచ్చని శ్రీ ఎస్.కోటేశ్వరరావు గారు, జాతీయ సేవా సమన్వయ కర్త సూచించారు.

## గిరిజన అభివృద్ధి:

- డాక్టర్ రాము మరియు ప్రొఫెసర్ రవికృష్ణ గిరిజన కమ్యూనిటీ మల్టీపర్పస్ సెంటర్ల నిర్మాణం గురించి వివరించారు. కర్ణాటకలో నిర్వహింపబడుతున్న పైలట్ కార్యక్రమాన్ని వివరించారు.
- సరస్సు పునరుద్ధరణ - ఉత్తర కర్ణాటకలో ఆచరణలో ఉన్న ఒక ప్రాజెక్టు గురించి ప్రొఫెసర్ రవికృష్ణ వివరించారు. ఇక్కడ ఎండిపోయిన చెరువులు, కుంటలను పునరుద్ధరించారు. స్థానిక గ్రామస్తులపై దాని ప్రభావం ఎంతగానో కనిపించింది.

## విపత్తు నిర్వహణ (Disaster Management) :

- దేశంలో రెండు విపత్తు నిర్వహణ శిక్షణా సంస్థలు (ఒకటి కోయంబత్తూరు, మరొకటి పశ్చిమబెంగాల్) ఏర్పాటు చేస్తున్నట్లు డీ.ఎం ఇంచార్జ్ చంద్రశేఖర్ వివరించారు.

## మధ్యాహ్నం 3-15 నుంచి 4-00 వరకు: శ్రీ సత్యసాయి యువజన విభాగం

### శ్రీ సత్యసాయి నేషనల్ క్రికెట్ లీగ్ మరియు యూనిటీ కప్

- అంతర్జాతీయంగా ప్రసిద్ధి చెందిన క్రికెట్ క్రీడాకారుల సహాయసహకరములతో శ్రీ సత్యసాయి యూనిటీ కప్ ను లీగ్ మరియు ఫైనల్స్ ఫార్మాట్ లో నిర్వహిస్తారు.
- ప్రశాంతినిలయంలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడానికి, ఆర్గనైజింగ్ కమిటీ, ప్రముఖ క్రికెట్ క్రీడాకారులను ఆహ్వానిస్తుంది.
- సమితి, జిల్లా, రాష్ట్ర స్థాయిలో నిర్వహించే మ్యాచ్ ల కొరకు విధివిధానాలు, ప్రమాణాలు మరియు సూచనలు త్వరలో పంపిణీ చేయబడతాయి.
- దేశవ్యాప్తంగా ఉన్న సాయి సమితులు మరియు జిల్లాల ప్రస్తుత గణాంకాల ప్రకారం సుమారు 40 వేల మంది యువత ఈ క్రికెట్ పోటీలలో పాల్గొనే అవకాశం ఉంటుంది.

## విలువల కోసం పరుగు (Run for Values):

- ఉన్నది ఒకటే మతం — అది ప్రేమ మతం, ఉన్నది ఓకే దైవం — అతడు సర్వాంతర్యామి అన్న స్వామి యొక్క సందేశాన్ని చాటుతూ, దేశం అంతటా విలువల కోసం పరుగు (Run for Values) నిర్వహించబడుతుంది.
- శ్రీ అమిత్ దూబే, రాష్ట్ర అధ్యక్షులు - మధ్యప్రదేశ్ ఈ కార్యక్రమం ఫార్మాట్ మరియు దాదాపు అన్ని రాష్ట్రాలను స్పృశించే రూట్ మ్యాప్ గురించి సమగ్రంగా వివరించారు.
- 5 మార్గాలలో పరుగు సమాంతరంగా ప్రారంభమై, ప్రశాంతినిలయం వద్ద ముగుస్తుంది. నిర్ణీత వాహనంలో కార్యక్రమానికి ప్రతీకగా జ్యోతి తీసుకొని అనుసరిస్తారు.
- ఈ విలువల కోసం పరుగు కార్యక్రమం 2026 లో జరపాలని ప్లాన్ చేయబడింది. పూర్తి వివరాలు త్వరలో అందించబడతాయి.

### జాతీయ లఘుచిత్రోత్సవం/పోటీ

### గ్లోబల్ యంగ్ అడల్ట్ కాన్ఫరెన్స్ - జూలై 2024

## సాయంత్రం 4-00 నుండి 4-30 వరకు: ఎడ్యుకేషన్ వింగ్ - పార్ట్ బి

- శ్రీ సత్యసాయి మార్గంలో పిల్లల పెంపకం
- ఇంటరాక్టివ్ వీడియో మరియు మల్టీమీడియా కంటెంట్ తో తల్లిదండ్రులు మరియు టీచర్ల కొరకు పేరెంటింగ్ మాడ్యూల్ ప్రారంభించడం.

## శ్రీ సత్యసాయి పాఠశాలలు:

- విద్యాజ్యోతి స్కూల్స్ మరియు సత్యసాయి స్కూల్స్, ఈ సంస్థలన్నింటికీ శతాబ్ది సంవత్సరం పొడవునా కార్యకలాపాలతో ఒక సరళమైన షెడ్యూల్ సిద్ధం చేయబడుతుంది.

### శ్రీ సత్యసాయి జాతీయ నాయకత్వ కార్యక్రమం

### యోగా దినోత్సవం

## రాత్రి 8-00 నుంచి 9-00 వరకు: ఫిల్మ్/మీడియా ద్వారా జనబాహుళ్యంలోకి శ్రీవారి సందేశ వ్యాప్తి

### సింఫనీ:

- శ్రీ సత్యసాయి సింఫనీని కొత్త ఫార్మాట్ లో ప్రదర్శించుటకు సన్నద్ధం. దీనిని న్యూఢిల్లీలో మరియు ప్రశాంతినిలయంలో ప్రదర్శించుటకు ప్రణాళికలు రచించబడుతున్నాయి (చెన్నై కి చెందిన సాయి శ్రావణం మద్దతుతో నిర్వహించబడుతుంది)

- కలకత్తాకు చెందిన కౌశిక్ ఆధ్వర్యంలో మరొక సింఫనీ నిర్వహింపబడుతుంది.
- వేద సింఫనీ - - ఆనో భద్ర సూక్తము థీమ్ గా సంగీతం మరియు నృత్యం.
  - స్వామి వారి 90వ జన్మదిన వేడుకల్లో భాగంగా సాయి సింఫనీ ఆర్కెస్ట్రా కోసం చేసిన ప్రణాళిక గురించి సాయి శ్రవణం సవివరంగా వివరించారు, దీనిని సాయి కుల్వంత్ లో మరియు తరువాత ఢిల్లీ, జర్మనీ మరియు చైనాలలో ప్రదర్శించారు. శతజయంతి ఉత్సవాల్లో భాగంగా మ్యూజిక్ ఫెస్టివల్స్, సింఫనీలు నిర్వహించే అవకాశాలను వివరించారు.
  - ప్రశాంతినిలయంలోని సాయి హీరా గ్లోబల్ కన్వెన్షన్ సెంటర్ లో ప్రపంచస్థాయి ఆడియో ప్రమాణాలను ఆయన హైలైట్ చేశారు. వివిధ సంగీత బృందాలను ఇక్కడకు తీసుకురావడానికి సిద్ధం చేస్తున్న ప్రణాళికలను పంచుకున్నారు.
  - దేశంలోని సాయి యువతతో సింఫనీని రూపొందించడంపై తన ఆలోచనలను సోదరుడు కౌశిక్ దత్తా పంచుకున్నారు.

## మానస భజరే గురు చరణం:

- "మానస భజారే గురు చరణం" పై ఒక అంతర్జాతీయ సంగీత వీడియో ప్రజంటేషన్.
  - భగవాన్ బాబా గౌరవార్థం సంగీత కచేరీలు/సభలు నిర్వహించే ఆయా రాష్ట్రాల్లోని సంగీత విద్వాంసులను/సంస్థలను గుర్తించి, శ్రీవారి పాదపద్మములచెంత సంగీత సమర్పణలతో శతజయంతి ఉత్సవాలను నిర్వహించాలని రాష్ట్ర అధ్యక్షులను కోరారు.

## డాక్యుమెంటరీలు:

- రాష్ట్రంలో చేసిన అన్ని సేవా కార్యక్రమాలను మరియు అనుసరిస్తున్న ఉత్తమ పద్ధతులను కలిగి ఉన్న ఒక సంక్షిప్త డాక్యుమెంటరీని అన్ని రాష్ట్రాలు రూపొందించవలెను.
- వీడియోగ్రాఫర్/ఫోటోగ్రాఫర్/కంటెంట్ రైటర్ లు (4-5 మందితో) కూడిన ఒక బృందాన్ని అందుబాటులో ఉంచాలి. ఈ బృందం దేశవ్యాప్తంగా పర్యటించి సేవా కార్యక్రమాలలో ఉత్తమమైన వాటిని వీడియో/ఆడియో డాక్యుమెంటరీగా తయారుచేస్తారు.

## ప్రత్యేక కార్యకలాపాల కొన్ని ఉదాహరణలు (వీడియో/ ఆడియో డాక్యుమెంటరీ చేయదగినవి):

- కమ్యూనిటీ కిచెన్ లు ⋆ శ్రీ సత్యసాయి బాలవికాస్ ⋆ అన్ని రాష్ట్రాల నుండి రాష్ట్రస్థాయి సేవా కార్యక్రమాలు ⋆ లద్దాఖ్, లేహ్, అండమాన్ నికోబార్, శ్రీనగర్ లలో సేవలు మొదలైనవి.

## సనాతన సారథి – 1,00,000 చందాదారులు:

- సనాతన సారథి చందాదారులను 1 లక్ష (ఇంగ్లిష్) వరకు పెంచడానికి ప్రణాళికలు రూపొందించాలి.

- ప్రాంతీయ భాషలలో సనాతన సారథి యొక్క చందాదారులను పెంచడానికి ప్లాన్ చేయాలని, మొత్తం అన్ని భాషలలో 1 మిలియన్ (10 లక్షలు) కు తీసుకురావాలని అభ్యర్థించబడింది.
- సీనియర్ ప్రభుత్వ అధికారులు మరియు ఇతర ముఖ్యమైన ప్రముఖులు, పబ్లిక్ లైబ్రరీలకు సనాతన సారథి మాసపత్రికల యొక్క చందాలను బహుమతిగా చెల్లించవచ్చు.

## సంస్థ office bearers-succession plan (చలన ప్రక్రియ) వారసత్వ ప్రణాళిక:

- రాష్ట్రస్థాయి ఆఫీస్ బేరర్లు, జిల్లా అధ్యక్షులు, జిల్లాస్థాయి ఆఫీస్ బేరర్లు మొదలగువారు తమ తమ వారసత్వ ప్రణాళికను (అనగా తమ తరువాత అట్టి బాధ్యతలను నిర్వహించువారియొక్క వివరములు) సంక్షిప్త ప్రొఫైల్ తో, వీలైనంత త్వరగా సమర్పించాలని సూచించారు.

## సాయి కనెక్ట్:

- సాయి కనెక్ట్ రిజిస్ట్రేషన్ల యొక్క వివరణాత్మక ప్రజంటేషన్ పంచుకోబడింది. అన్ని రాష్ట్రాల్లోని అన్ని స్థాయిల్లో అనుమతులను (Approvals pending in Sai Connect) త్వరితగతిన చేపట్టాలని కోరారు.
- సేవా కోఆర్డినేటర్లు మరియు రాష్ట్ర అధ్యక్షులు తమ తమ రాష్ట్రాల్లో మీటింగ్ సమయంలో ప్రదర్శించిన గణాంక అంతరాలను పరిష్కరిస్తూ సాయి కనెక్ట్ ని అప్ డేట్ చేయాలని కోరారు.

## జిల్లాలు, సమితుల పనితీరు – పనిచేయని ఆఫీస్ బేరర్లు – సభ్యులు:

- తక్కువ పనితీరు కనబరిచే జిల్లాకు, ఒక రాష్ట్రస్థాయి ఆఫీస్ బేరర్ ను నియమించాలని మరియు కార్యకలాపాలను దగ్గరగా సమన్వయం చేయాలని రాష్ట్రాల అధ్యక్షులకు సూచించారు.
- రాష్ట్ర అధ్యక్షులు ఆఫీస్ బేరర్ల పనితీరును నిష్పాక్షికంగా పరిశీలన చేయాలని, పనిచేయని ఆఫీస్ బేరర్లపై నిర్ణయం తీసుకోవాలని కోరారు.

## ఖాళీలు:

- సమితి, జిల్లా మరియు రాష్ట్రస్థాయిలో ఖాళీలను ప్రజెంటేషన్ లో వివరించారు. గురుపూర్ణిమ 2024 నాటికి నియామకాలను పూర్తి చేయాలని సంబంధిత రాష్ట్ర అధ్యక్షులను అభ్యర్థించారు.

## 500 యాక్టివ్ యూత్ – ఫ్యూచర్ రెడీ నెక్ట్స్ జనరేషన్ (Future Ready Next Generation):

- సమీప భవిష్యత్తులో సంస్థకు పూర్తి ఉపయుక్తముగా ఉండే 500 మంది పురుషులు మరియు 500 మంది మహిళలతో కూడిన ఒక బృందాన్ని సిద్ధం చేయాలి. వారి సంబంధిత బయోడేటా, నైపుణ్యాలు, విద్యార్హత, పని అనుభవం, సంస్థాగత నేపథ్యం వారు పాటించు విలువలు మరియు లభ్యతలను దృష్టిలో ఉంచుకొని వీరి పేర్లను ప్రతిపాదించాలి.

- పై అర్హతల అనుసారం ప్రొఫైల్స్ ను పరిశీలించి, యువతీ యువకుల పేర్లను 2024 జూన్ 15వ తేదీ లోపు సమర్పించాలని అన్ని రాష్ట్రాల అధ్యక్షులను కోరారు.
- సంబంధిత Google ఫారం త్వరలో పంపబడుతుంది.

**నిధులు:**

- జాతీయ కార్యక్రమాలు మరియు శతజయంతి ఉత్సవాలకు నిధులు సమకూర్చుకోవడం అంశంపై రాష్ట్ర అధ్యక్షులు, జోనల్ అధ్యక్షులు మరియు స్టేట్ ట్రస్ట్ కన్వీనర్లతో ఒక సమావేశం.

**రాష్ట్ర ట్రస్టులతో సమావేశం:**

- ప్రశాంతినిలయంలో రాష్ట్ర ట్రస్ట్ కన్వీనర్లు, స్టేట్ ట్రస్ట్ సభ్యులు, స్టేట్ బుక్ ట్రస్ట్ సభ్యులతో సమావేశం ఆగష్టు 2024 లో ప్లాన్ చేయబడింది.

**శతజయంతి ఉత్సవాలకు రాష్ట్ర స్థాయి ప్రణాళిక. ● మీడియా వ్యూహం:**

- వ్యూహాన్ని నిర్ణయించడానికి దీనమలార్ సంపాదకులు, దైనిక్ భాస్కర్ మరియు ఇతర ప్రసిద్ధ వార్తాపత్రికలు మరియు మీడియా అధిపతులను ఆహ్వానించవచ్చు.
- శతజయంతి ఉత్సవాలు, స్వామి సందేశాన్ని వ్యాప్తి చేయడానికి గురుపౌర్ణమికి ముందు లేదా తరువాత ప్రశాంతినిలయంలో మీడియా అధిపతులతో సమావేశం నిర్వహించబడుతుంది.
- నమూనా ఆహ్వానాలను AIP కార్యాలయం ద్వారా అన్ని రాష్ట్ర అధ్యక్షులకు పంపబడుతుంది, ఇది స్థానిక మీడియా సంస్థలకు ఆహ్వానాన్ని అందించడానికి ఉపయోగపడుతుంది.
- సోషల్ మీడియా

**సాధారణ కార్యకలాపాలను కూడా శోభాయమానంగా నిర్వహించడం:**

- యిచ్చుట మరియు క్షమించుట - సాధన - ఆరాధన - ఒక నిర్దిష్ట రోజున దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున చేయడం ద్వారా స్వామివారి సందేశం మరియు కార్యాచరణను హైలైట్ చేయడం.
- జ్యోతిధ్యానం మానవాళికి స్వామి ఇచ్చిన వరంగా మరియు వ్యక్తిగత సాధనా మార్గంగా ముందుకు తెసుకువెళ్ళవలెను.

**ఆన్ లైన్ కోర్సులు:**

వాహిని సుధామృతం మరియు రుద్రమయం కొరకు అభ్యాసకుల సంఖ్యను పెంచడం.

**లక్ష గళార్చన:**

100 వేల స్వరాల్లో భగవాన్ మహిమను గానం చేయడం వంటి ప్రత్యేక కార్యక్రమాలు.

## మధ్యాహ్నం 2-00 నుండి 4-00 వరకు: సదస్సులు మరియు ప్రత్యేక ప్రాజెక్టులు

### సైన్స్ అండ్ స్పిరిచ్యువాలిటీపై గ్లోబల్ కాన్ఫరెన్స్:

- ప్రశాంతినిలయంలో శ్రీ సత్యసాయి సేవా సంస్థలు, భారతదేశం ద్వారా నిర్వహించబడే కార్యక్రమం. సెంట్రల్ ట్రస్ట్ తో సంప్రదింపుల ద్వారా తేదీలు నిర్ణయించబడతాయి.
- పాల్గొనేవారు నోబెల్ బహుమతి గ్రహీతలు, శాస్త్రవేత్తలు మరియు శ్రేష్ఠులైన శాస్త్రవేత్తలు, వివిధ శాస్త్రీయ సంస్థల అధిపతులు మరియు ఆధ్యాత్మిక అధిపతులు అయి ఉండాలి.

### సేవా సదస్సు:

- 2025 నవంబర్ 20 మరియు 21 తేదీలలో శిక్షణ పొందిన సేవాదళ్ అందరితో సేవా సదస్సు నిర్వహించబడుతుంది.

### మహిళా సదస్సు – 2026:

- వివిధ రంగాలకు చెందిన జాతీయ మరియు అంతర్జాతీయ గుర్తింపు కలిగిన మహిళలతో ఒక చక్కటి సదస్సు నిర్వహించబడాలి. (తేదీ, థీమ్ త్వరలో ఖరారు చేయబడుతుంది ).

### ఉరవకొండ ప్రాజెక్టు:

- మన ప్రియమైన స్వామివారి అవతార ప్రకటన క్షేత్రాన్ని ఉరవకొండలో పునరుద్ధరించి, ఇంకా సుందరముగా తీర్చి దిద్ది అనేకరకములుగా భక్తులకు ఉపయోగపడే విధంగా ప్రణాళికలు రూపుదిద్దుకుంటున్నాయి.
- చిన్న చిన్న భక్త బృందాలు ఉరవకొండను సందర్శించడానికి మరియు దర్శనాలు చేసుకోవడానికి ఈ ప్రక్రియ ఉపకరిస్తుంది.

### Traffic islands:

- **The Traffic island model of Baroda was shown and States were requested to explore and identify potential places to establish such Sri Sathya Sai Traffic islands.**

## రాత్రి 7-30 నుండి 9-00 వరకు : ముగింపు సమావేశం

### కార్యకలాపాల సారాంశం:

- సమావేశంలో చర్చించిన అన్ని విషయాలను గౌరవనీయ అఖిలభారత అధ్యక్షులు శ్రీ నిమీశ్ పాండ్యా మరొకమారు పునరుద్ఘాటించారు. ప్రియాతిప్రియమైన భగవాన్ బాబావారి శతజయంతి వేడుకలలో భాగంగా ఏ కార్యక్రమం చేయుటకైనా రాష్ట్ర అధ్యక్షులు మరియు ఇతర ఆఫీస్ బేరర్లు మానసికంగా, భౌతికంగా ఎల్లవేళలా సిద్ధంగా ఉండాలని ఆదేశించినారు.

- **aip.office@ssssoindia.org** ఈమెయిల్ కు అన్ని కమ్యూనికేషన్లను మార్క్ చేయాలని సూచించారు.
- ధర్మక్షేత్రంలో ప్రచురింపబడుతున్న శ్రీ సత్యసాయి బాలవికాస్ పత్రికను అన్ని రాష్ట్రాల అధ్యక్షులకు పంపిస్తారు.
- గురుపౌర్ణమి సందర్భంగా కమిటీల ఏర్పాటు, వివిధ వ్యక్తులకు సేవల అప్పగింత, బృందములను ఏర్పాటు చేసి పునఃసమీక్ష చేస్తారు.
- గురుపౌర్ణమికి నాలుగు రోజుల ముందు ప్రశాంతినిలయంలో నిర్వహించే సమావేశాలకు జాతీయ ఆఫీస్ బేరర్లు, రాష్ట్ర అధ్యక్షులు అందుబాటులో ఉండాలని AIP గారు ఆదేశించారు.

**మేనేజింగ్ ట్రస్టీ, శ్రీ సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ - శ్రీ ఆర్.జె.రత్నాకర్ గారి ముగింపు ప్రసంగం:**

- శ్రీ సత్యసాయి సేవా సంస్థలు, రాష్ట్రఅధ్యక్షులు చేస్తున్న కృషిని శ్రీ ఆర్.జె.రత్నాకర్ గారు తమ ప్రసంగంలో కొనియాడారు. గత జన్మదిన వేడుకలు, స్వామివారితో జరిగిన సంభాషణలోని కొన్ని సంఘటనలను ఆయన ఉటంకించారు.
- భగవాన్ బాబావారి దివ్య వైభవానికి తగినట్లుగా శతజయంతి ఉత్సవాలు అత్యంత శక్తివంతంగా, ఎంతో ఉత్సాహంగా జరుగుతాయని ఆయన ఎంతో విశ్వాసాన్ని వెలిబుచ్చారు.
- భగవానుని శతజయంతి వేడుకలకు సంస్థయొక్క ప్రతి సభ్యుడు/సభ్యురాలు "ఇది నాకు భగవానుడు ప్రసాదించిన మహాభాగ్యము" అని భావించి ఎవరికివారు అంకితభావముతో స్వామివారి శతజయంతి కార్యక్రమములను అత్యంత శ్రద్ధా విశ్వాసములతో నిర్వహించవలెనని సూచించినారు.

**-: జై సాయిరాం :-**

ప్రేమతో,

సదా సాయి సేవలో,

P. Venkat Rao

పి.వెంకట్రావు